విశ్వాలయంలో మానవత్వపు పూజారి

బెహారా సాహితి

మీరెప్పుడైనా "ఈశ్వరపురం" వెళ్ళారూ?

ఆంధ్రలో అదో మామూల కుగ్రామం. అంతా కలిపి ఆరువందల గడప. ఊరికి పడమటగా కొద్దిదూరంలో సవతిపిల్లలా మాలగూడెం. తల్లిమనసులా చల్లని కోనేరు వూరి మధ్యగా. కోనేరు నానుకుని గంభీరంగా ఆకాశంవైపు చూస్తూ గుడిగోపురం. అందులో అందమైన వేణుగోపాలుడు. ఆయనగారి కిరుప్రక్కలా సత్య, రుక్మిణీను. మూడు అడుగుల ముచ్చటైన విగ్రహం. చేతిలో వేణువు, ముఖంలో చిరునవ్వు, చిరునవ్వులో చిలిపిదనం పసుపుపచ్చని పట్టుపంచ, ధగధగలాడే కళ్ళు. నిలువెత్తు దీపపు సెమ్మల్లో జ్యోతులు అతగాడి అందాన్ని మైమరచి చూస్తూ, నిశ్చలంగా వుండిపోయాయి. ఆయనగారి వంటిని పొళ్ళనగలు దీపపువెలుగులో మరింత జిగేలు మంటున్నాయి.

"రోజురోజుకీ నీ సౌందర్యం క్రొత్త సొగసులు చేర్చుకుంటోందయ్యా స్వామీ. ఈ భువనమోహన సౌందర్యం నాకోసమేనా? ఈ చిన్న గుడిలో నా కోసమా యిలా వుండిపోయావు?"

స్వామిమెడలో తులసిమాల వేస్తూ, చిరునవ్వుతో అడిగాడు కృష్ణమాచారి.

అదే సమయంలో, గుడినానుకునేవున్న ఓ చిన్న పెంకుటింటి వసారాలో, ఊసూరుమని నిట్టూరుస్తూ ఓ చిన్నది అనుకుంది. "ఈ అందమంతా ఎవరికోసం? నాకు నేనే ఆనందించుకోనా?" అని.

"అమ్మడూ! దీపం పెట్టావుకావేం? అబ్బాయి స్నానమయి, దీపారాధనకి వెళ్ళినట్టున్నాడు" మెత్తని మందలింపు ముసలమ్మ మాటల్లో

"ఆ! పెడతా మామ్మా!" అపరాధం చేసినట్టు అనిపించి, చటుక్కున లోపలికెళ్ళింది అనసూయ, ఆ చిన్నది

"ఆ పెట్టమ్మా పెట్టు, పొద్దువాలిపోయింది. పాపంలా చీకట్లు ముసురుకోకముందే" ముసలమ్మ గొణుగుడు మరి వినపడలేదా చిన్నదానికి. కాని ఎందుకో ఉలిక్కిపడింది. అన్యమనస్కంగానే గూట్లోవున్న కిరసనాయిలు దీపం అందుకుని వెలిగించింది. వత్తి కాస్త పెద్దదిచేసింది. చటుక్కున పైభాగమంతా మసిబారిపోయింది. వత్తి క్రిందకి దించింది. వెలగనా, మాననా అన్నట్లు తటపటాయిస్తోంది దీపం. 'హూ కిరసనాయిలు లేనట్టుంది' లేచి వంటింటివేపుగా వెళ్ళింది అనసూయ.

"ఏవిటమ్మా ఆలస్యం?" వసారాలో కూలబడినట్టుంది ముసలమ్మ, లోపలికో కేకవేసింది.

"బుడ్డీలో నూనె అయిపోయింది మామ్మా! పోసి తెస్తున్నా."

"అయ్యో! పొద్దుండగానే చూసుకోరుటమ్మా!"

"అన్నీ ఈవిడికే కావాలి" విసుగ్గా అనుంది అనసూయ.

గుళ్ళో గంట వినిపించింది. ముసలమ్మ మెల్లగాలేచి గుమ్మం దిగింది. గుడిలోకి దారి తీసింది.

గుడి ఆవరణ అంతా కలిసి వందగజాలు. ఊరికి మధ్యగా, ముద్దులొలుకుతూ వుంటుంది. గర్భగుడికి ముందు కాస్తంత వసారా. వెనగ్గా ఓ చిన్న గన్నేరు చెట్టు, చుట్టూ తులసిచెట్లూ వున్నాయి.

ఆవరణంతా శుభ్రంగా తుడిచి, నీళ్ళుచల్లి, ముగ్గులు పెట్టివుంటుంది ఎప్పుడూను. గోపురంలో పావురాళ్ళ కాపురం, ధ్వజస్తంభం మీద వాలే పేరు తెలియని పిట్టలు. కృష్ణమాచారి మధ్యాహ్నంపూట చల్లే నూకలుకోసం వచ్చే పిచుకలు, వీటి చిన్నిచిన్ని శబ్దాలుతప్ప, మరే అలికిడీ వినిపించదక్కడ. మంద్రస్థాయిలో కృష్ణమాచారి పాడు భక్తిగీతాలు, ఉచ్ఛస్వరంతో అతనుచ్ఛరించే మంత్రాలు, ఈ పిట్టల కలకలలు తప్పించి, ఎప్పుడూ నిశ్శబ్దంగా వున్నట్టే వుంటుందా ఆవరణంతా. గుడి గోడలకి, గోపురానికి వున్న తెల్లసున్నం, మరింత ధవళమై ప్రశాంతతని వెలారుస్తున్నట్టే వుంటుంది.

గోడలకి మధ్యమధ్య గీసిన ఎర్రనిగీతలు మహాగంభీరంగా కనిపిస్తాయి. ఎంతో చిన్న ఆలయమే అయినా, ముఖద్వారం దాటి లోపలి కడుగు పెట్టగానే మనకి తెలియకుండానే, ఏదో గంభీరము, ప్రశాంతము, విశాలము అయిన ప్రపంచంలోకి అడుగు పెట్టినట్లుగా వుంటుంది. ఒక్కసారి చల్లగా అయిపోతుంది మనసంతా.

మౌనం పాటించవలసిందని, విన్నపాలు, హెచ్చరికలు అక్కడ రాసిలేవు. అయినా, హఠాత్తుగా నోళ్ళు మూతబడిపోతాయి.

అజ్ఞాతంగా ఎవరో, "ఎందుకు వృథా మాటలు! ఇటు చూడరాదూ, కళ్ళు, మనసు విప్పుకుని" అన్నట్లు వుంటుంది. ఎదురుగా దేదీప్యమానంగా వెలుగుతూ వేణుగోపాలుడు. కాని అక్కడ మాత్రం మహాసందడి సుమండీ. చేయెత్తు దీపపుసెమ్మెల్లో వెలుగులుచిమ్మే జ్యోతులు. ఆ వెలుగుల్లో మరింత నల్లగా మెరుస్తూ కొంటెగా నవ్వే గోపాలుడు. తళతళలాడే నగలు, కలకలలాడే పూవులు. మితిమీరిన భక్తి పరవశతతో మంత్రాలు చదువుతూ కృష్ణమాచారి. మళ్ళా ఆ గర్భగుడిలో....అదో ప్రపంచం.

భక్తిగా నమస్కరించింది ముసలమ్మ. కృష్ణమాచారి ఓ చూపు ఇటు చూసి, మళ్ళా అటు తిరిగి అందుకున్నాడు "ఓం ముకుందా నమః" అంటూ. గర్భగుడికెదురుగా, ధ్వజ

స్థంభానికి చుట్టూ కట్టిన సిమెంటుగట్టుకి చేర్లబడి కూచుండిపోయింది ముసలమ్మ.

"చీకట్లు ముసురుకోకముందే దీపం వెలిగించాలని తెలియదూ పిల్లదానికి" కాస్త విసుగ్గా అనుకుంది లోపల్లోపల, "హూ! ఏం పిల్లో! అదేం వాలకమో! అత్తగారుంటే అదో దారి. అత్త, మామ లేని కాపరం, అయితేనేం. ఎన్నిజన్మల పుణ్యమో కృష్ణమాచారి పెళ్ళాం అయింది" ముసలమ్మ, కళ్ళు చిట్లించి, లోపలికి చూసింది. హారతి యిస్తున్నాడు కృష్ణమాచారి. హారతి వెలుగులో వేణుగోపాలుడిని చూడలేదు ముసలమ్మ. శాంత, గంభీరమైన చిరునవ్వుతో నిశ్చలంగా నిలబడ్డ పూజారి ముఖమే కొత్తగా చూస్తున్న దానిలా చూస్తోంది. మూడుపదుల వయసు లేదు నాయనకి. మూడుకాళ్ళ ముసలాడికి పుట్టని వైరాగ్యం, యిప్పుడే పుట్టింది. మడి పంచె, జారుముడి, పట్టెనామం, పరమ భాగవతోత్తముడిలా వుంటాడు. పన్నిద్దరాళ్వారులలో ఎవరో ఈ చిట్టితండ్రి? ముసలమ్మ కళ్ళు చెమ్మగిల్లాయి. ఇంతలో పట్టుచీరల రెపరెపలు, గాజుల గలగలలు, నవ్వుల కిలకిలలు. గుమ్మందాటి రెండడుగులు వేయగానే, మౌనంగా, వినయంగా తలదించి, ముందుకు నడిచారు.

"ఎవరూ? నువ్వా ధనమ్మా! ఏమిటీ? ఓహో! కొత్తకోడలా! అప్పుడే కాపరానికొచ్చిందన్న మాట. బాగుందమ్మా! బాగుంది. దైవదర్శనానికి తీసుకొచ్చావన్నమాట. మంచిపని చేశావు. ఏదీ ఇలా రావే పిల్లా! మళ్ళీ ఏటికి నీలాంటి కొడుకు నివ్వమని కృష్ణుడికి దణ్ణం పెట్టుకో!"

ముసి, ముసి నవ్వులు నవ్వింది కోడలు. అత్తగారూ నవ్వింది చిన్నగా. అంతలోనే ఏదో గుర్తువచ్చినట్లు గుళ్ళోకోసారి చూసి, ముసలమ్మ పక్కనే చతికిలబడుతూ రహస్యంగా అడిగింది.

"ఏం గౌరంపిన్నీ మనవరాలు నీకు మునిమనవడ్ని ఇచ్చేదుందా లేదా? మూడేళ్ళు కావస్తోంది పెళ్ళయి?"

"ఏమో తల్లీ! ఆ చక్రధరుడికి ఇంకా దయ కలగలేదు. మునిమనవడ్ని ఎత్తుకుంటేగాని ఈ జీవుడికి మోక్షం లేదు మరి" బోసినోటితో నిండుగా నవ్వింది

కుతూహలంగా చూస్తున్న కోడలితో, "ఆ పూజారిగారి మామ్మ ఈవిడ పూజారిగారికి తల్లీ, తండ్రీ కూడా పోయారు. ఆయనొక్కడే కొడుకు. ఈ అవ్వగారే సాయం, ఆచిన్న వాళ్ళిద్దరికీను." అంటూ పరిచయ వాక్యాలు పలికింది అత్తగారు.

"ఏం సాయంలే, ముసిలిముండను, నేనూ ఓ సాయమే" దీర్ఘంగా నిట్టూర్చింది. నిట్టూర్పులో నిష్ఠూరం ధ్వనించి,కుతూహలం రేగింది అత్తగారిలో.

"ఏం పిన్నీ, అనసూయమ్మ సఖ్యంగానే వుంటుందా?" ఆరా తీసే ధోరణిచూసి, ముసలమ్మకి మండింది

"నా కోడలికి కోడలుగాని, నా కోడలు కాదుగా, అందువల్ల సఖ్యంగానే వుంటుంది" అంది, కొత్తకోడలివేపు సాభిప్రాయంగా చూస్తూ. చురుక్కుమంది ఆ ఇద్దరికీను. ధనమ్మగారికీ, కోడలికీ మధ్య అప్పుడే రవరవలకి నాంది పడిందని వూళ్ళో ఆడంగులంతా చెవుల కొరుక్కోడమే అందుకు కారణం చటుక్కున లేచి, "అమ్మాయ్ దా, అదిగో వారి చేతికియ్యి అరటిపళ్ళూ, కొబ్బరికాయాను" అంటూ గర్భగుడిలోంచి బయటికొస్తున్న, కృష్ణమాచారితో నవ్వుతూ చెప్పింది "అబ్బాయి పేర అష్టోత్తరం చేయించండి" అని.

"అలాగేనమ్మా" సౌమ్యంగా, చిరునవ్వుతో చెప్పి, లోనికి వెళ్ళాడు. కళ్లెత్తి ఎవరినీ కూడా చూడడు. ఆ ముఖంలో ఆ చిరునవ్వు ఎప్పుడూ ఒక్కలాగే వుంది చిన్నవాడైనా, చెయ్యెత్తి దణ్ణం పెట్టాలని వుంటుంది. ధనమ్మ లోపలే అనుకుంది.

'నడకలో నెమ్మది, మాటలో సౌమ్యత, ముఖంలో శాంతం, ఓ మహర్షిలా వున్నాడు. ఇంత చిన్నవయసులో అంత పెద్దతనం ఎలా అబ్బిందో' కొత్త కోడలికి ఆశ్చర్యంగా అన్పిం

చింది. అతడు తీర్థ, ప్రసాదాలు అందిస్తుంటే చూసింది. అతగాడు కళ్ళెత్తలేదు. అలాగని ముఖం దించుకునీ లేడు, ఆ చూపులు....అవి ఎటో వున్నాయి.

*   *   *

"అనసూయమ్మా! ఇలా రద్దూ ఓమారు!" ముసలావిడ కేకకి త్రుళ్ళిపడింది అనసూయ. నూతి వళ్ళెం దగ్గర బాల్చీలో బట్టలు జాడిస్తున్నది. తలెత్తి ఓమారు అటువేపు పిట్టగోడ దగ్గర నిలబడ్డ శాస్త్రీని చూసి, రెప్పలు టపటప లాడించింది. చిన్నగా నవ్వి, గాలిలోకి ఓ ముద్దు విసిరి, పక్కకి తప్పుకుంది చెట్ల చాటుకి....ఆ శాస్త్రీ. గుడికి ఉత్తరంవేపున పూజారికి గల చిన్న పెంకుటిల్లు తప్ప మరి ఆ వీధిన యిళ్ళు లేవు. అర ఫర్లాంగు దూరంలో పెరట్లోవున్న నూతి దగ్గర్నుంచి, ధనమ్మగారి పెరడు కనిపిస్తూ వుంటుంది. అసలు కృష్ణమాచారివున్న యిల్లు దేవాలయంలో ఓ భాగమే అని చెప్పవచ్చు. గుడిగంటలూ, కృష్ణమాచారి పూజా తప్ప, అనసూయకి రోజుల్లో మరోమాటా పలుకూ వినిపించదు. అంతా నిశ్శబ్దం. దానికి ప్రశాంతత అని పేరు పెట్టుకోవచ్చనుకోండి నచ్చినవాళ్ళు! కాని అనసూయకి నిశ్శబ్దం నచ్చదు. పరిసరాల్లోనే కాక పడకలోనూ కృష్ణమాచారి 'నిశ్శబ్దా'న్ని భరించడం అనసూయ తరం కాలేదు. 'మరందుకే ధనమ్మగారి రెండో కొడుకు తనలో సృష్టిస్తున్న సంచలనంతో, యీ ముని ఆశ్రమంలాంటి కొంపలోగల నీరస, నిర్జీవ, నిరర్థకమైన బ్రతుకుని ఎలాగో వెళ్ళదీస్తోంది.'

విసురుగా బాల్చీ తీసుకుని, గబగబ కాళ్ళు చప్పుడుచేస్తూ నడిచివస్తున్న అనసూయను, బుగ్గమీద చేయించుకుని, చురచుర చూస్తూ నిలబడి వుంది ముసలమ్మ. గతుక్కుమంది అనసూయ.

'వంటింట్లోంచి పిలిచింది. ఇంతలోనే పెరట్లో కేప్పుడొచ్చి పడిందో? అతన్ని.... అతన్నిగాని చూడలేదుకదా!' బెదురుగా చూసింది.

"అనసూయమ్మా!"

'బుడుగు ఏశ్వరయ్య్య బట్టల దుకానం!'

టాంకు బండిమీద ఓ పసికూన గట్టిగా ఏడుస్తున్నాడు. అతని ఏడుపు విని చుట్టూ పదిమంది పోగయారు. ఆ గుంపులోంచి ఓ మధ్య వయస్కురాలు ఆ పసివాడి దగ్గరకు వచ్చి "ఏడవకు నాన్నా ఏడవకు - తప్పిపోయావా?" అని అడిగింది. ఆ పసికూన ఏడుపు ఆపి తనను ఆప్యాయంగా పలకరించిన మధ్య వయస్కురాలికేసి, చుట్టూమూగిన జనంకేసి ఓ చూపు పారేసి - మరింతగా జనం పోగవనిచ్చి........ అప్పుడు గట్టిగా అరుస్తూ ఇలా అన్నాడు.

"అవును, నేను తప్పిపోయాను. బుడుగు ఏశ్వరయ్య్య మా నాన్న. ఆయనకి బట్టల దుకానం ఆబిడ్సులోని జి. పి. ఓ. ఆఫీసుకు ఎడంప్రక్క మూడవ సందులో ఉంది. ఆ దుకాణంలో పురుషులకు కావలసిన అన్ని రకముల షర్టులూ సూటింగులూ, స్త్రీలకు అన్ని రకములైన నూలు పట్టుచీరలూ సరసమైన ధరలకు దొరుకుతాయి. ఇంతెందుకు పిన్నల నించి పెద్దలవరకు కావలసిన దుస్తులన్నీ ఈ సిటీలోని అన్ని వస్త్రషాపులలో కన్నా తక్కువ ధరలో మేలురకంవి లభ్యమవుతాయి. అక్కడకు చేర్చండి నన్ను!"

—నాని

ఆగింది.

"నీ మొగుడి తాతముత్తాతల దగ్గర్నుంచి, ఈ కృష్ణపరమాత్మకి పూజారిత్వం నెరుపుతున్నారు," ఎందుకు చెప్తుందో అర్థంకాలేదు.

"ఈ దేవాలయమే వాళ్ళ ప్రపంచం అందులోనే ఒదిగిపోయారు నీ అత్తగారి, అత్తగార్లు కూడాను, ఇలా చూడు "

"ఊ " బాల్చీ చేతిలోనే పట్టుకుని, ఎందుకో అధైర్యంగా చూసింది.

"నీ పేరు నీకు తెలుసుకదూ!"

ముసలమ్మ చూపు, కంఠం తనలోని చైతన్యాన్ని పటకారుతో నొక్కి, వూపిరాడకుండా చేస్తున్నట్టయింది.

"ఈ పేరంటే ఈ నాటికి నువ్వు పెట్టుకున్నావుగాని, ఆ పేరుకే పెద్దరికం తెచ్చారు ఈ వంశంలోని కోడళ్ళు. నువ్వు కళంకం తేకు సుమా!" ముఖం త్రిప్పుకుని ముసలమ్మ, విసవిస నడిచింది వంటింటివేపు స్థాణువై పోయింది అనసూయ. అలా ఎంతసేపు నిలబడిందో తెలియదు. చివరకి తనమీద తనకే జాలి కలిగింది.

"మామ్మా! సాయంత్రం స్వామివారికి చక్రపొంగలి చేసిపెట్టాలి. అనసూయేదీ! చెప్పు తనతో." కృష్ణమాచారి వేదాంత గ్రంథాలమధ్య నుంచి, మామ్మకి గుర్తుచేశాడు ఆ కంఠంవిన్న అనసూయలో కోపం బుస్సున పొంగింది ఆ రాతికి పెట్టిన నైవేద్యంలాగే వుంది, తన యౌవనమూను. ఆయనెంత ఆరగించాడో, ఈయనా అంతే అనుభవించాడు

ఆరగించే దేవుడికే నైవేద్యం పెట్టాలన్నది అనసూయ అభిమతం.

గ గ గ

సాయంత్రం ఆరు అయేసరికి కృష్ణమాచారి ఆరు నూరైనా, స్నానం కానిచ్చి, మడిబట్టలతో ముఖాన నామాలతో, గొంతెత్తి శ్లోకాలు చదువుకుంటూ, కృష్ణ విగ్రహానికి అలంకరణలు చేస్తూ వుంటాడు. పూజ చేయించేందుకు ఎవరేనా వస్తూ వుంటారు. శ్రద్ధగా, భక్తిగా అర్చన చేసి అపురూపంగా తీర్థ ప్రసాదాలనందిస్తాడు. వారూ వెళ్లాకా, రాత్రి తొమ్మిదిదాకా ధ్యానంలో గడుపుతాడు. ముసలమ్మకూడా నిశ్శబ్దంగా ఆ గుడిలోనే ఓ మూల ఒదిగి భగవత్సంకీర్తనం చేస్తూ వుంటుంది. ఇద్దరూ కలిసి, ఇంట్లోకి నడుస్తారు, కృష్ణమాచారి గుడి తలుపులు తాళం వేసుకుని, మామ్మ చేయి పట్టుకుని నడిపిస్తుండగా. అనసూయ కాపురానికి వచ్చిన తరువాత ఏనాడూ ఈ కార్యక్రమం తప్పడం జరగలేదు

గ గ గ

హారతి యిచ్చి, పళ్ళెం కిందపెట్టి ఇవతల గుమ్మంలో కాలుపెడుతూనే "మామ్మా!" అన్నాడు కృష్ణమాచారి.

ధ్వజస్థంభాని కానుకుని కూచున్న ముసలమ్మ వణుకుతోంది.

"జ్వరం తిగిలినట్టుందిరా నాయనా!"

"అయ్యో! పద లోపలికి. మంచు పడుతోందికూడాను," జబ్బ పట్టుకుని లేవదీసి, ఆసరా యిచ్చి, నడిపించాడు

గడియారం ఒక్కటి కొట్టింది ఆలయం మెట్లు దిగి, తన యింటి మెట్లెక్కుతూనే "అనసూ మామ్మకి చూడు జ " అతని మాటలు నోట్లోనే వుండిపోయాయి తన యింట్లోంచి బయటకు వస్తోన్న వ్యక్తినిచూసి, ఆశ్చర్యంతో ఆగాడు. కళ్ళు పెద్దవి చేసింది ముసలమ్మ. జ్వరం మాట మరిచింది నిటారుగా నిలబడింది. పూజారి యింటి పై మెట్టుమీద అతను, క్రింద మెట్టుమీద కృష్ణమాచారి అతను వెలవెలపోయాడు ఏదో చెప్పబోయాడు తడబడుతూ "మందు మందు కస్తూరి మాత్రలు వున్నాయేమో అమ్మ తెమ్మంటే" పూజారి కళ్ళలోంచి తెల్లని ఐరావతమేదో తన మీద దూకబోతునట్టు, మంచు శిఖరాలు కూలి పడబోతున్నట్టూ, పాల సముద్రంలో ఈతరాక మునిగిపోతున్నట్టు ఏమిటో ఏమిటో అర్థంకాని భయం ఒళ్ళంతా గడ్డకట్టించింది

అప్రయత్నంగా ముసలమ్మ అనేసింది.

"ఓరి అప్రాచ్యుడా!"

"మామ్మా!" కృష్ణమాచారి సన్నగా ఒణికాడ.

ఏడుపు ముంచుకొచ్చింది ముసలమ్మకి.



అంతలో గుమ్మందగ్గరకొచ్చి నిలబడింది అనసూయ. చెదిరినజుట్టు, చెరిగినబొట్టు. విస్మయంగా చూచాడు కృష్ణమాచారి. ఆ వ్యక్తి గబగబ తప్పించుకుంటూ పరుగులా నడిచాడు ముఖం దించుకుని. పరిస్థితి అర్థమైన అనసూయ నిర్జీవప్రతిమలా నిలబడింది. ముసలమ్మకంత శక్తి ఎలా వచ్చిందో, గబగబ మిగిలిన ఆ నాలుగు మెట్లూ శరవేగంతో ఎక్కేసింది. గది మధ్యగా వేళ్ళాడదీసిన లాంతరు గుప్పు గుప్పుమంది.

"పాపాత్ములారా!" అంటూ ముసలమ్మ అనసూయ జడను మొదట్లో పట్టుకుని, ఒక్క గుంజుగుంజింది.

"ఎప్పుడో కనిపెట్టేసనే నీ విషయం. ఇంతకి తెగిస్తావని అనుకోలేదు. పాపీ! ఒసే భ్రష్టూ! ఎన్ని జన్మల పాపయో నీ రూపాన ఈ నాడు తటస్థపడింది మాకు. నిన్ను కన్నతల్లి ఎలాటిదో నీ తండ్రి ఎటు "

"మామ్మా!" ఆవేశంతో వణికిపోతున్న ముసలమ్మని రెండుచేతులతోనూ పట్టుకుని, శాంతపరిచే ప్రయత్నంచేసాడు, వీపుమీద రాస్తూ.

"నా తండ్రిని ఈ చిన్నతండ్రిని పరమభాగవతోత్తముడు కదే అయ్యో ఎంత పిశాచివే " ముసలమ్మకి ఏడుపుతో మాట పెగలటంలేదు.

భయం, శోకం, పశ్చాత్తాపం...అనసూయకి మరి నిలబడే శక్తి లేకపోయింది. నిశ్చలంగా ఇటే చూస్తున్న కృష్ణమాచారి కళ్ళలో సాక్షాత్తు వేణుగోపాలుడే చిరునవ్వుతూ కనిపించాడు

అతని ముఖంమీద లాంతరు వెలుగు మరింత ప్రకాశమానంగా కనిపించింది. ముఖం మీద నామాలు త్రిశూలంలా కనిపించాయి. అతని కళ్ళలో కనిపించే విస్మయం, ఆమెని నిలువునా క్రుంగదీసింది. అప్పుడే, తనని పట్టిన దెయ్యం వదిలివెళ్ళిందని తెల్సుకున్న దానిలా, గజగజ వణికింది.

"భయమెందుకు అనసూయా?" దగ్గరగా రాబోయాడు.

చటుక్కున వెనకడుగు వేసింది.

"పాపిష్టిదాన్ని తాకకురా నాయనా!" ముసలమ్మ అరిచింది.

"నువ్వు పడుకుందుగాని పద మామ్మా!" నడిపించుకు వెళ్ళాడు. కుప్పలా అక్కడే కూలి, కుళ్ళి, కుళ్ళి ఏడవసాగింది అనసూయ.

ముసలమ్మ తిట్లు, గొణుగుడు, మూలుగు

వరసగా వినిపిస్తూనేవున్నాయి అనసూయకి. కృష్ణమాచారి మాట, పలుకులేదు.

గడియారం పదకొండు గంటలు కొట్టింది.

"మామ్మా!" కృష్ణమాచారి గొంతు మృదువుగా వినపడింది.

"ఊ!"

"చిన్నప్పుడు .... అదే .... ఓసారి నాకు వల్లమాలిన జ్వరం వచ్చింది! జ్ఞాపకముందా?"

"ఎప్పుడూ...."

"అదే మామ్మా! తాతయ్య పోయాక...."

"ఆ .... ఆ .... జ్ఞాపకముంది. మూణ్ణెల్లు మంచంలో పడి .... మాయదారి రోగం.... నీ ప్రాణాలు పీల్చి పిప్పిచేసింది కాదూ...."

"మరే!"

"అదెందుకు గుర్తుకొచ్చిందిరా నాయనా!"

"మరేం లేదూ! చేదుగా, ఘాటుగా కషాయాలూ, మాత్రలూ నూరిపోసేవారు కదూ నువ్వు, అమ్మాను."

"ఆ!" నీరసంగా ముసలమ్మ గొంతు. అందులో జ్ఞాపకాల బరువు.

"చాటుగా మాటుగా బెల్లం డబ్బాదగ్గర చేరేవాడ్ని. కాస్తంత వూరగాయముక్క దక్కించుకుని చప్పరించేవాడ్ని, గుర్తుందీ?"

"మరే! మరే!" హాసరేఖ, వేదనాభరితమైన ముడుతలమధ్య, సన్నగా పాకింది.

"అమ్మ, నువ్వు మందలించేవారు ఔనా."

వంగి, ముసలమ్మ తలమీద చేత్తో రాస్తూ, తలగడ సరిచేస్తూ, అడిగాడు.

"కాక....కటికపత్యం చెయ్యాలని మీనాన్న ఆదేశం.నువ్వు... మరి....అయినా చిన్నవాడివి. అంత కటికపత్యం నీవల్ల నవుతుందా? నోరు వూరుకునేది కాదు చిన్నముండకి." వంగిన మనవడి బుగ్గలు పుణికింది.

"పాపం! ఎన్ని కోరికలు, కలలు! కటిక పత్యం ఆ పిచ్చిది.... అనసూయకి మాత్రం సాధ్యమా మామ్మా!"

"ఏవిటీ?" వింటున్న అనసూయకీ, ముసలమ్మకీకూడా వెర్రిచూపు పడింది.

కృష్ణమాచారి చెప్పుకుపోయాడు.

"నా పొరపాటూ ఇప్పుడే తెలిసింది మామ్మా! ధర్మార్థ కామ, మోక్షాలల్లో మోక్షాన్ని చివరికే చేర్చారు. సంసారమంటూ ఏర్పరచుకున్నాకా, ఓ యెద్దు మరీ ముందుగా గమ్యం చేరుకుంధామని గంతువేస్తే, మరో యెద్దు ఏం చేయగలదూ? కూలబడదూ! దాని కాళ్ళ శక్తికూడా చూడాలిగా! దాని కాళ్ళకి అటువంటి శక్తినిచ్చే ప్రయత్నమే చేయక పోవడం నా తప్పే, కాదంటావా మామ్మా!"

"అయితేమాత్రం...."

"మామ్మా! ఆకలి బాధకి ఓర్చుకోలేక వ్యాసులంతటివారు కాశిని శపించబోయాడు."

"ఏమైనా నీలాంటి పుణ్యాత్ముడ్ని...."

"మహామునీశ్వరుడు గౌతములవారి సాహచర్యంలో అన్నాళ్ళుగడిపిన అహల్యాదేవి...."

"నీ ముందు నేను మాటాడలేనురా నాయనా! కాని నా కడుపు మండిపోతోంది."

"ఇంద. చల్లని యీ మజ్జిగ తాగు!" అంటూ లేచివెళ్ళాడు. మళ్ళీ వచ్చి పక్కనే కూచుని "తప్పుచేసిన బిడ్డని తన్ని తగిలెయ్యావు కదా! తల్లి మనసు తెలీదూ! కృష్ణమాచారి మామ్మ అంటే సామాన్యమయిన ఆడదనుకుంటుందా ప్రపంచం! అందరిలాంటి దానివి నువ్వూ అయితే....ఈ కృష్ణమాచారికి మామ్మ వెలా అవుతావు? ఆలోచించు." చిన్నపిల్లని బుజ్జగించినట్టు బుజ్జగించాడు. తెల్లవార్లూ ఏదో చెపుతూనే వున్నాడు. నెమ్మదిగా, మృదువుగా బోధనలు చేస్తూనే వున్నాడు. ముందు గదిలో గోడకి జేర్లబడి శూన్యమైన చూపులతో నిస్త్రాణంగా కూర్చుని వుంది అనసూయ రాత్రి తెల్లవార్లూ.

తెలతెలవారుతుండగా, తల కొద్దిగా పక్కకి వాలింది. కళ్ళు అరమూతలు పడుతున్నాయి అప్పుడే.

"అనసూయా?" వంగి, భుజంమీద చేయి వేస్తూ పిల్చాడు.

ఉలిక్కిపడింది. ఎవరూ? ఎవ....ఓ....ఎర్రబడ్డ కళ్ళెత్తి, అయోమయంగా చూసింది.

గౌతముడా? .... గౌతమమహర్షా .... అబ్బే ....కాదు కాదు....ఆ కళ్ళల్లో ఎంత కరుణ! కణ్వమహర్షిలా వున్నాడు. □